

## విజయలక్ష్మి మృతి బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే ఉదయభాను

సూర్యాపేట, సెప్టెంబర్26( వాయిస్ టుడే ప్రతినిధి): మేళ్లచెరువు మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు పాలేటి రామారావు సతీమణి పాలేటి విజయలక్ష్మి సంతాప కార్యక్రమంలో పలువురు రాజకీయ, ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు. జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఆవుల రామారావు,కొట్టే సైదేశ్వరరావు తదితరులు హాజరై విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు పాలేటి రామారావు మరియు వారి / సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి శ్రీనివాసరావు, హైకోర్టు అడ్వకేట్ ఉసా రఘు, రాయపూడి చిన్ని, కుదరవెల్లి బసవయ్య, గాలి శ్రీనివాస్ నాయుడు, ఏనుగులవీరాంజనేయులు, సూరిశెట్టి బసవయ్య, బానోత్ బాబు, న్యాయవాది రామిశెట్టి రామకృష్ణ, తమ్మినేని హనుమంతరావు, కాశి, అచ్యుత్ రావు, వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు....




## చాకలి వీరనారి ఐలమ్మ స్ఫూర్తి ఆదర్శంగా తీసుకోవాలి

### దౌల్తాబాదులో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న పలు పార్టీల నాయకులు

నర్సాపూర్: హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ లో శనివారం నాడు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను పలు పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ సబ్బండవర్గాల ఆత్మగౌరవానికి మహిళలు చైతన్యానికి ఆమె ప్రత్యేకంగా నిలిచారని వారు తెలిపారు ఐలమ్మ సేవలను స్మరించుకుంటూ ఆమె పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరేశం దౌల్తాబాద్ పటేల్ ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్ సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు బిట్ల మహేష్ దౌల్తాబాద్ గ్రామపంచాయతీ సభ్యులు అసాజీ శ్రవణ్ హత్నూర మండల్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఇబ్రహీం హత్నూర మండల్ బిఆర్ఎస్ యువత అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## నేడు తెలంగాణ ఉద్యమకారుల 9వ ఆవిర్భావ దినోత్సవం

### – భారీగా తరలిరావాలని రాష్ట్ర కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి పిలుపు



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 26 వాయిస్ టుడే : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నేడు యాదాద్రిలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు,రాష్ట్ర నలుమూలల నుంచి ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకలను దిగ్విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ సాధన కోసం ఎంతోమంది ఉద్యమకారులు ప్రాణాలను, కుటుంబాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని గుర్తుచేశారు,ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటికీ,ఉద్యమకారు లకు తగిన గుర్తింపు,సంక్షేమం అందడంలో ఇంకా సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉద్యమకారుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఫోరం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని చెప్పారు. నేడు జరిగే ఈ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా గత తొమ్మిదేళ్ల ప్రస్థానాన్ని సమీక్షించడంతో పాటు,భవిష్యత్తులో ఉద్యమకారుల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై మరియు అంశాలపై కీలక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్క ఉద్యమకారుడికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు.



## బాసర వేద భారతి పీఠంలో దేశ క్షేమం కోసం ధర్మ రక్షణ యజ్ఞం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)సెప్టెంబర్ 26: నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ వేద భారతి పీఠంలో ధర్మ పరిరక్షణ, దేశ సుభిక్షం, లోక కళ్యాణం కోసం ప్రత్యేక వైదిక హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తపస్వి, యశస్వి, ఓజస్వి అయిన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ధర్మమార్గంలో పురోగమించాలనే మహా సంకల్పంతో, "ధర్మో రక్షతి రక్షితః, లోకా: సమస్తా: సుఖినో భవంతు" అనే వేద ఘోషతో పీఠాధిపతి శ్రీ వేద విద్యానంద స్వామీజీ ఆధ్వర్యంలో వేదమూర్తులైన ఋత్విక్కులచే స్వస్తి వాచనం, ఆయుష్య, ధన్వంతరి, రాజ్యాధికార హోమాలు జరిపారు. ఈ హోమాది కార్యక్రమాల్లో ప్రయాగ్‌రాజ్‌కు చెందిన మహాముని శ్రీ యోగి శుక్రాయి నాథ్ పాల్గొన్నారు. ఈనెల 17వ తేదీ నుండి నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ యజ్ఞంలో వేద ఘోషతో పీఠం మార్మోగుతోంది.

# పీఏసీఎస్ 133వ సర్వసభ్య సమావేశం

**– రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం అభివృద్ధి!**

**– రైతులకు మరింత మెరుగైన సేవలు**

**– పిఏసిఎస్ చైర్మన్ గౌరవెల్లి మురళీధర్ రావు**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్–26 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం చిన్నకాల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభను సంఘం నూతన చైర్మన్ గౌరవెల్లి మురళీధర్‌రావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు హాజరయ్యారు. ముఖ్య అతిథులను సంఘ కార్యదర్శి వల్ల కొండ రమేష్ శాలువాలతో సత్కరించారు. అనంతరం సంఘ కార్యదర్శి రమేష్ సంఘానికి సంబంధించిన జమా ఖర్చులు, ఆస్తులు, అప్పులు, రెండు వేల ఇరవై ఐదు,ఇరవై ఆరు సంవత్సరం ఆడిట్ నివేదిక, రుణాల వసూలు శాతం, రైతులకు అందించిన రుణాలు, సంఘ నిల్వలు తదితర అంశాలను మహాజనసభలో చదివి వినిపించారు. సభ్యులు, రైతుల సమక్షంలో ఆయా అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, నూతన చైర్మన్ మురళీధర్‌రావు మాట్లాడుతూ గత పాలకవర్గాలు తీసుకున్న నిర్ణయాలతో సహకార సంఘం గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. సంఘం పరిధిలోని వివిధ గ్రామాల్లో గోదాముల నిర్మాణం చేపట్టి రైతులకు అవసరమైన సేవలను సకాలంలో అందించారని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆశీస్సులతో నూతన పాలకవర్గం పదవీ బాధ్యతలు చేపట్టిందని తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రైతులకు అవసరమైన రుణాల వితరణ, ఎరువులు, యూరియా తదితరాలను సకాలంలో అందుబాటులో ఉంచడంతో పాటు సంఘం ఆధ్వర్యంలో నూతన వ్యాపార కార్యకలాపాలను చేపట్టి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. చిన్నకలువల గ్రామంలో రైతులు, ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సహకారంతో ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. అలాగే రైతుల సౌకర్యార్థం సంఘంలో గోల్డ్ లోన్, లాకర్ సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో పాటు చిన్నబొంకూర్ గ్రామంలో మినీ మిల్క్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ గౌరవెల్లి మురళీధర్‌రావుతో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు చిలుక సతీష్, సామ రాజేశ్వర్‌రెడ్డి, సంఘ పరిధిలోని గ్రామాల సర్పంచులు ఏరుకొండ స్రవంతి రమేష్, మేకలపోచాలు, అబ్బోజు చారి, అట్ల కుమార్, సటు ఉత్తమ్‌కుమార్, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. వెంకటేశ్వర్లు, అనిల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, సంఘ సభ్యులు, రైతులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## మక్తల్ అడ్వకేట్స్ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ అధ్యక్షుడుగా తిమ్మన్న

మక్తల్ సెప్టెంబర్ 26 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ కోర్ట్ అడ్వకేట్ అడ్ హక్ కమిటి అధ్యక్షుడు గా డి తిమ్మన అడ్వకేట్ ఎంపిక అయ్యారు. శని వారం మక్తల్ పట్టణం కోర్టు భవనం లో బార్ అసోసియేషన్ హాడ్ హక్ కమిటి అధ్యక్షుడు ఎంపిక నిర్వహించారు. ఎలక్షన్లో 36 మంది అడ్వకేట్లు పాల్గొనగా తిమ్మన్న అడ్వకేట్ అధ్యక్షునిగా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా తిమ్మన్న ను శాలువ తో సన్మానించారు. కార్యక్రమం లో అడ్వకేట్ లు రాజేశ్వర్ గౌడ్, కాళేశ్వర్, నర్సింలు సురేందర్, సూర్య ప్రకాశ్, దత్తాత్రేయ, ఆనంద్, రవి కుమార్ గౌడ్, భరత్, ఆనంద్ సునీత, రాజశేఖర్, వెంకటేష్ గౌడ్, రఘు నందన్ గౌడ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో వాటర్ పైప్ లైన్ లీకేజీలకు మరమ్మతులు



మక్తల్ సెప్టెంబర్ 26 వాయిస్ టుడే ప్రతినిధిబీ మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో పలుచోట్ పైప్ లైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టినట్లు స్థానిక వార్డు కౌన్సిలర్ అలుకురి పావని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రాజయ్యడ ఏఈ నాగశివ గార్ల కు 16వ వార్డులో వాటర్ పైప్ లైన్ ల లీకేజీలు ఉన్నట్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే... సిబ్బందిని పంపించి వాటర్ పైప్ లైన్ మరమ్మతులు చేపట్టినట్లు పావని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే 16వ వార్డులో మంత్రి వాకిటి శ్రీహరి గారి ప్రత్యేక చొరవతో దాదాపు 6 లక్షల లీటర్ల కెపాసిటీతో మున్సిపాలిటీలోనే అతిపెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టామని, దీంతోపాటు వార్డు పరిధిలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు జోరుగా సాగుతున్నాయని, ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్కురి రవికుమార్ కో ఆప్షన్ నెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్ మార్కెట్ డైరెక్టర్ శాలెం మున్సిపల్ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట జైన మందిరంలో ప్రత్యేక పూజలు

### పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నర్సాపూర్ (వాయిస్ టుడే) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పరిధిలోని నవాబుపేట గ్రామంలో గల జైన మందిరంలో బాధపద పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు నవాబుపేట గ్రామంలో స్వామిని పల్లకి సేవలో ఊరేగింపు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్ ఎస్సై శ్రీధర్ రెడ్డి జైన సోదరులు శివ సత్యనారాయణ సిద్ధార్థ కృష్ణ మూర్తి శ్రీనాథ్ నర్సింలు వీరయ్య నీ మీ నాథ్ సత్యనారాయణ మోహన్ శేఖర్ శశికాంత్ విశాల్ రోయింగ్ రాహుల్ సుశీల్ రాహుల్ ఆదిరాజ్ నవాబుపేట గ్రామ సర్పంచ్ బుచ్చయ్య ఉపసర్పంచ్ బావి సీనియర్ జర్నలిస్ట్ అన్వర్ హుస్సేన్ గ్రామస్తులు గ్రామ పెద్దలు జైన సోదరులు పాల్గొన్నారు.



## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**– ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం**

**– ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్–26 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ నూట ముప్పై ఒకటవ జయంతి వేడుకలను రజక సంఘం మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్థానిక కౌన్సిలర్, ప్రజాప్రతినిధులు పాల్గొని, ఆమె చేసిన పోరాటాలను వరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యంగా యువత చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను తెలుసుకుని, ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం ఎంతో గొప్పదని, మహిళలు సైతం హక్కుల కోసం పోరాడేలా ఆమె చైతన్యం కల్పించారని వక్తలు అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, స్థానిక కౌన్సిలర్లు గాజుల రాజమల్లయ్య, కందునూరి సమతకుమార్, ఉట్ల వరప్రసాద్, రజక సంఘం మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్, గరిగే శోభ రాణి శ్రీనివాస్, గాదాసు మంజుల రవీందర్, తొర్రి కొండ ప్రభాకర్, అమిరి శెట్టి శ్రావణి రాకేష్, బిఆర్ఎస్ నాయకులు పారుపల్లి గుణపతి, మాజీ ఎంపిటిసి సుర శ్యామ్, బాపురావు, రజక సంఘం అధ్యక్షులు నిట్టూరి మైసయ్య, నిట్టూరి అర్జున్,నిట్టూరి సతీష్, చాతల శివ, నిట్టూరి సంపత్, నిట్టూరి దీపక్, రాజు,రజక సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# రామన్నగూడెంలో వరద బాధితులకు బియ్యం పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు

**గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు గారి సూచనలతో వరద బాధితులకు అండగా నిలిచిన కూటమి నాయకులు**



కృష్ణా జిల్లా(గన్నవరం)వాయిస్ టుడే: గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, రామన్నగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుడమేరు పొంగి గ్రామంలోని పలు ఇళ్ళు, వరి పొలాలు జలమయమైన నేపథ్యంలో గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావుగారి ఆదేశాలతో ఈరోజు ఉదయం రామన్నగూడెంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో వరద బాధితులకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ముంపు బారిన ప్రతి కుటుంబానికి 10 కె.జి.ల బియ్యం, భోజన వసతి కల్పించారు. ఈ శిబిరంలో బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కాకులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు ముద్దరబోయిన దాసు చేతుల మీదుగా వరద బాధితులకు బియ్యం పంపిణీ చేసి అనంతరం కూటమి నాయకులు అందరూ కలిసి వరద బాధిత కుటుంబాలకు స్వయంగా భోజనాలు వడ్డించి ఆదుకున్నారు.

ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ బుడమేరు పరివాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురవటంవలన బాపులపాడు మండలంలోని చిట్టచివరి గ్రామాలైన రామన్నగూడెం, రంగయ్య అప్పారావుపేట గ్రామాల్లో వరి కొంత ఆయకట్టు నీట మునిగిందని, కొన్ని ఇళ్ళు వరద ముంపుకు గురి అయ్యాయని ఈ విషయం స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుగారి దృష్టిలో ఉందని, త్వరలోనే వరి పంట నష్టాన్ని వ్యవసాయాధికారులు, ఇళ్ళ నష్టాన్ని రెవిన్యూ అధికారులతో అంచనా వేయించి వరద బాధితులకు న్యాయం చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు జాస్తి భూపతి, యూనిట్ ఇన్ ఛార్జ్ చలసాని శ్రీనివాస్, మండల తెలుగు యువత అధ్యక్షులు అన్నె చైతన్య, టి.డి.పి. నాయకులు జూపూడి బాల కృష్ణమూర్తి, వడ్లమూడి ప్రసాద్, రెడ్డి వీరంజనేయులు, పొట్లూరి జగన్, జనసేన నాయకులు నల్లిబోయిన వెంకటేష్, వి.ఆర్.ఓ. జి. సీమోను, పంచాయతీ కార్యదర్శి జాస్తి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**